ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV
www.MHRtv.com

మెదక్ | సంపుటి: 18 సంచిక: 336 | ఆదివారం, 03 ఆగస్టు 2025 | పేజీలు: 07 | వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com

# డ్రగ్స్ తీసుకుంటే వణుకు పుట్టిస్తాం



## కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరిక
## క్రీడల్లో రాజకీయ జోక్యం తగ్గుతుంది
## పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో పాలసీ
## స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీ ఏర్పాటు
## డగ్స్, గంజాయి నియంత్రణకు ఈగల్ ఫోర్స్
## స్పోర్ట్స్ కాన్ క్లేవ్‌లో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ఆగస్టు 02 (ప్రజాస్వరం):**

రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి తీసుకుంటే వణుకు పుట్టిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇలాంటి నిషేదిత మత్తు పదార్థాలు సప్లై చేసినా కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డ్రగ్స్ సప్లై చేసేవాళ్లు తెలంగాణ వైపు చూసేందుకు కూడా భయపడాలని, అందుకే ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. గంజాయి, డ్రగ్స్ తీసుకునే వారు ఎంతటి పెద్దవారైనా ఈగల్ ఫోర్స్ వదిలిపెట్టదని నొక్కి చెప్పారు. గంజాయి, డ్రగ్స్ తీసుకోవాలంటే భయం కలిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన స్పోర్ట్స్ కాన్ క్లేవ్‌లో

...మిగతా 2లో

# 50 ట్రిప్స్.. జీరో రిజల్ట్స్..!

హస్తిన యాత్రలో రేవంత్ రెడ్డి అర్ధశతకం సాధించారు..
తెలంగాణ రాష్ట్రాన్ని ఫైల్స్‌తో కాకుండా..
ఫ్లైట్ బుకింగ్స్‌తో నడిపిస్తున్నారు..
రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కావాలి..
ఢిల్లీకి యాత్రలు చేసే టూరిస్ట్ సీఎం కాదు: కేటీఆర్



2

# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల లెక్క కాదు బీజేపీ..

నాకు మంత్రి పదవి కావాలని
అడగలేదు.. వద్దని చెప్పలేదు..
బీజేపీ పార్టీలో
ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలి
అనేది అధిష్టానం నిర్ణయిస్తుంది..
కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల లెక్క
కాదు బీజేపీ: బండి సంజయ్



2

# బీఆర్ఎస్‌ను ఏకిపారేసిన ఈటల..

బీఆర్ఎస్‌కి ఓబీసీల
గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు
రిజర్వేషన్ల పేరుతో రేవంత్‌రెడ్డి
బీసీలను నిలువునా మోసం చేస్తున్నారు
మోసం చేసింది కాంగ్రెస్ అని
ప్రజలు డిసైడ్ అయ్యారు
రిజర్వేషన్లు 50 శాతానికి
మించకూడదని కోర్టులు చెబుతున్నాయి
బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే
ముఖ్యమంత్రి భరతం పడతాం : ఈటల



**హైదరాబాద్ ఆగస్టు 02 (ప్రజాస్వరం):**

హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో అనేక అంశాలు ఉన్నాయని, స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగ అవకాశాల్లో బీసీలకు 42 శాతం ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. బీఆర్ఎస్ హాయంలో బీసీ శాతం 23 కు పడిపోయిందని

...మిగతా 2లో

# సొంతవారు వెయిటింగ్.. బయటివారికి పోస్టింగ్

పురపాలక శాఖలో 32 మంది కమిషనర్లు వెయిటింగ్
డిప్యుటేషన్‌పై వచ్చిన వారికి కమిషనర్లుగా చాన్స్
కొన్ని చోట్ల ఇన్‌చార్జీలుగా చక్రం తిప్పుతున్న మేనేజర్లు




**హైదరాబాద్ ఆగస్టు 02 (బ):**

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో జూన్‌లో భారీ సంఖ్యలో జరిగిన మున్సిపల్ కమిషనర్ల బదిలీలు కొత్త సమస్యను తెరమీదకు తెచ్చాయి. సాధారణ బదిలీలపై ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తూ బదిలీలు, పదోన్నతుల ద్వారా 129 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేశారు. అయితే, ఈ బదిలీల్లో మున్సిపల్ శాఖకు చెందిన కమిషనర్లతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల నుంచి 'ఆన్ డ్యూటీ'పై

...మిగతా 2లో

# కేసీఆర్ కు ఉచ్చు బిగుస్తోందా..? మహేష్ గౌడ్ చెప్పిన నిజం..!

కాళేశ్వరం కమిషన్ స్పష్టం చేసింది.. కేసీఆర్ దోషి
కార్ రేస్‌లో కేటీఆర్ అవినీతికి పాల్పడ్డాడు
బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్రానికి ప్రమాదకరం.. మేము మేల్కొని ఆపించాం
కాంగ్రెస్‌లో గ్రూపులు పార్టీ బలం : మహేష్ గౌడ్



2

# ఢిల్లీకి 500 సార్లు వెళ్తాం..

మీకు
ఎందుకు బాధ
ప్రజల సమస్యల
పరిష్కారానికే
ప్రయాణం
ఎమ్మెల్సీ
అద్దంకి దయాకర్



3

# ట్రంప్ విమర్శలకు మోదీ కౌంటర్

త్వరలోనే మూడో అతిపెద్ద
ఆర్థిక శక్తిగా భారత్
అవతరిస్తుందన్న ప్రధాని
2028 నాటికి మూడో స్థానం
ఖాయమంటున్న
మోర్గాన్ స్టాన్లీ నివేదిక
ప్రగతి ఫలాలు నిరుపేదలకూ అందుతున్నాయని మోదీ వ్యాఖ్య
ప్రపంచ వృద్ధిలో 16 శాతానికి పైగా
వాటా భారత్‌దేనని స్పష్టీకరణ



2

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్రం కొర్రీలు

నిబంధనల
పేరిట అడ్డగింతలు
ఇండ్ల నిర్మాణానికి
కేంద్రంపై ఆధారపడలేదు
కేంద్రం సహకరించకున్నా
ఇండ్ల నిర్మాణం ఆగదు
మంత్రి పొంగులేటి
శ్రీనివాసరెడ్డి



3

# సర్కారు బడికి 'రాం' రాం!

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదులో భారీ తగ్గుదల

తెలంగాణలో రెండేళ్లలో
5,23,986 మంది తగ్గిన వైనం
ఉత్తరప్రదేశ్‌లో 31.88 లక్షలు..
రాజస్థాన్‌లో 15.31 లక్షలమంది గుడ్‌బై
చాలా రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి..
1.58 కోట్ల మంది సర్కారు బడులకు దూరం
సర్వ శిక్ష అభియాన్ కింద అధునాతన
వసతులు.. అయినా కార్పొరేట్‌ల వైపే మొగ్గు
యూడీఐఎస్ఈ నివేదికల ఆధారంగా వెల్లడి



**హైదరాబాద్ ఆగస్టు 02 (ప్రజాస్వరం):**

ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో (గవర్నమెంట్, లోకల్ బాడీ) చేరుతున్న విద్యార్థుల సంఖ్య రోజురోజుకూ తగ్గుతోంది. సర్కారు బడుల్లో అత్యాధునిక సాంకేతిక సౌకర్యాలు, డిజిటల్ పద్ధతిలో బోధన చేస్తున్నా కార్పొరేట్ స్కూళ్ల వైపే మొగ్గు చూపుతున్నారు. 2019-20 నుంచి 2021-22 వరకు సర్కారు బడుల్లో పెరిగిన ఎన్‌రోల్‌మెంట్.. ఆ తర్వాత 2022-23, 2023-24ల వరకు వచ్చే సరికి గణనీయంగా పడిపోయింది.

2024-25లో కూడా సర్కారు బడుల్లో విద్యార్థుల చేరిక ఆశాజనకంగా లేదని యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్

...మిగతా 2లో



# సొంతవారు వెయిటింగ్.. బయటివారికి పోస్టింగ్

మొదటిపేజీ తరువాయి

వచ్చిన వారికి కూడా పోస్టింగులు దక్కాయి. మరోవైపు మున్సిపల్ శాఖకు చెందిన 32 మంది కమిషనర్లకు ఎలాంటి పోస్టింగులు ఇవ్వకుండా 'వెయిటింగ్'జాబితాలో పెట్టారు.

కొన్ని మున్సిపాలిటీల్లో మేనేజర్లుగా ఉన్న వారికే మున్సిపల్ కమిషనర్లుగా అదనపు బాధ్యతలు అప్పగించారు. పదోన్నతులు, ఆన్‌డ్యూటీపై వచ్చిన వారికి బదిలీల్లో ప్రాధాన్యత దక్కడంతో సొంత శాఖకు చెందిన కమిషనర్లు పోస్టింగు కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. వెయిటింగ్‌లో ఉన్న 32 మంది కమిషనర్లలో 25 మంది స్పెషల్ గ్రేడ్, గ్రేడ్ వన్ కమిషనర్ హోదాలో ఉన్న వారే కావడం గమనార్హం. వీరిలో కొందరికి '100 రోజుల ప్రణాళిక'ఇన్‌చార్జీలుగా బాధ్యతలు అప్పగించినా నామమాత్రంగా విధులు నిర్వర్తిస్తున్నారు.

తమకు భవిష్యత్తులో పోస్టింగు వచ్చినా వెయిటింగ్ పీరియడ్‌కు సంబంధించిన వేతనాలు తిరిగి పొందడంలో ఆర్థిక శాఖ నుంచి ఇబ్బందులు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వెయిటింగ్ జాబితాలో ఉన్న ఇద్దరు స్పెషల్ గ్రేడ్ కమిషనర్లు పదవీ విరమణ గడువుకు చేరువలో ఉన్నారు. పోస్టింగ్ లేకుండా రిటైర్ అయితే తమకు దక్కాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ సకాలంలో అందకుండా పోతాయనే ఆందోళనలో వారు ఉన్నారు.

**బయటి నుంచి వచ్చినవారిదే హవా**

రాష్ట్రంలో మున్సిపల్ కమిషనర్లు గ్రేడ్ 1, 2, 3తో పాటు స్పెషల్ గ్రేడ్, సెలక్షన్ మున్సిపాలిటీల్లో పనిచేస్తున్నారు. వీరి లో గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షల ద్వారా నేరుగా ఎంపికైన వారితోపాటు కొందరు మేనేజర్ల స్థాయి నుంచి, మరికొందరు సెక్రటేరియట్ సర్వీసుల నుంచి పదోన్నతులపై కమిషనర్లుగా వచ్చారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, రవాణా తదితర శాఖ లకు చెందిన వారు కూడా 'ఆన్‌డ్యూటీ'పేరిట తమ పర పతి ఉపయోగించి మున్సిపల్ కమిషనర్లుగా పోస్టింగులు దక్కించుకున్నారు.

అయితే, పదోన్నతులు, ఆన్ డ్యూటీలు ఇవ్వడంలో మున్సిపల్ కమిషనర్ల ఖాళీలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినట్లు సమాచారం. దీంతో సొంత శాఖకు చెందిన వారిని వెయిటింగ్ జాబితాలో చేర్చి, బయటి నుంచి వచ్చినవారికి పోస్టింగులు ఇచ్చారు. పోస్టింగుల్లో అధికార పార్టీ ప్రజాప్రతినిధుల సిఫారసులు, ఒత్తిళ్లతో పాటు ఇతర అంశాలు కూడా కీలక భూమిక పోషించినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. ఈ తరహాలో పోస్టింగులు పొందిన వారు గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు కీలక మున్సి పాలిటీల్లో తిష్ట వేశారనే విమర్శలు ఉన్నాయి.

పదోన్నతులు, ఆన్‌డ్యూటీ ద్వారా కమిషనర్లుగా పోస్టింగులు పొందిన వారికి పురపాలన, పట్టణాభివృద్ధిపై అనుభవం లేకపోవడం కూడా క్షేత్ర స్థాయిలో పలు సమస్యలకు దారితీస్తోంది. గత నెలలో జరిగిన బదిలీల్లో జరిగిన లోపాలను సరిదిద్దేందుకు వెయిటింగ్ జాబితాలో ఉన్న కమిషనర్లకు పోస్టింగులు ఇచ్చే ప్రతిపాదనలు ప్రస్తుతం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది.

# బీఆర్ఎస్‌ను ఏకిపారేసిన ఈటల..

మొదటిపేజీ తరువాయి



ఆయన మండిపడ్డారు. బీసీల కళ్లలో మట్టి కొట్టిన పార్టీ బీఆర్ఎస్ పార్టీఅని, బీఆర్ఎస్ పార్టీకి ఓబీసీ ల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన ఏకిపారేసారు. రేవంత్ రెడ్డి ఓటమిని అంగీకరించారని, డిక్లరేషన్ ల పేరిట అనేక హామీలిచ్చారన్నారు. రేవంత్ రెడ్డిని అర్థం చేసుకోలేకపోయామనీ, మోస పోయామని ప్రజలు అనుకుంటున్నారని ఈటల అన్నారు. రిజర్వేషన్ల పేరుతో రేవంత్ రెడ్డి బీసీలను నిలువునా మోసం చేస్తున్నారని, 20 నెలలు దాటిపోయింది రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేకపోతున్నారన్నారు.

అంతేకాకుండా..'మోసం చేసిన కాంగ్రెస్ అని ప్రజలు డిసైడ్ అయ్యారు. ఫీ రియాంబర్స్‌మెంట్ లేక పిల్లలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పాత పద్ధతుల్లో ఫీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం, లేకపోతే సీఎం నీ భరతం పడతామని హెచ్చరికలు ఇస్తున్నాం. ఎన్ని హామీలున్నాయో గుర్తుందా రేవంత్ రెడ్డి..?. బీసీ రిజర్వేషన్లపై కమిషన్ వేసిన రేవంత్ రెడ్డి, ఆ కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ కు చట్టబద్ధత ఉంటదా..?. రిజర్వేషన్లపై మొట్టమొదటి కమీషన్ వేసిన రాష్ట్రం తమిళనాడు. చట్టబద్దంగా 9th సెడ్యూల్ ల్లో చేర్చుకొని రిజర్వేషన్లను సాధించుకున్న తొలి రాష్ట్రం తమిళనాడు ఢిల్లీకి వెళ్ళి రేవంత్ డ్రామాలు ఆడుతున్నారు, బీజేపీపై నెపం వేసే కుట్రలు చేస్తున్నారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడదని కోర్టులు చెబుతున్నాయి. ఆర్టికల్ 340, కమిషన్ ఎంక్వారి 1942 ప్రకారం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్ళాలి. బీసీలను మోసం చేసే కుట్రలు రేవంత్ రెడ్డి మానుకోవాలి. రేవంత్ కు ఆత్మశుద్ధి ఉంటే మంత్రి వర్గంలో బీసీలకు ఏం ఇచ్చారు..? ఏం శాఖలు ఇచ్చారో చెప్పాలి. బీ ఆర్ ఎస్ ఉన్నంత కాలం బీసీ ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి లేదు. బీఆర్ఎస్ ఉన్నంత కాలం బీసీ అధ్యక్షుడు కయ్యే పరిస్థితి లేదు. కాంగ్రెస్ హయాంలో బీసీ ముఖ్యమంత్రిని చేయలేదు, భవిష్యత్ లో కూడా చేస్తారనే నమ్మకం లేదు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి నీ భరతం పడతాం.' అని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల లెక్క కాదు బీజేపీ..

- నాకు మంత్రి పదవి కావాలని అడగలేదు.. వద్దని చెప్పలేదు..
- బీజేపీ పార్టీలో ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలి అనేది అధిష్టానం నిర్ణయిస్తుంది..
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల లెక్క కాదు బీజేపీ: బండి సంజయ్



హైదరాబాద్ ఆగస్టు 02 (ప్రజాస్వరం):

కరీంనగర్ జిల్లా చొప్పదండిలో సైకిళ్ళ పంపిణీ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ.. మంత్రి పదవి నాకు వద్దని చెప్పలేదు, కావాలని నేను అధిష్టానాన్ని అడగలేదన్నారు. క్రమశిక్షణ గల బీజేపీ పార్టీలో ఎవరికి ఏ బాధ్యత ఇవ్వాలి అనేది అధిష్టానం నిర్ణయిస్తుంది.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలాంటింది కాదు బీజేపీ అన్నారు. నాకు మా నాయకత్వం ఏ బాధ్యత ఇచ్చినా నేను నిర్వహిస్తా..రైతును రారాజును చేయడమే నరేంద్ర మోడీ లక్ష్యం.. 11 ఏళ్లలో రైతుల కోసం రూ.71 లక్షల కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం మోడీదే అని బండి సంజయ్ పేర్కొన్నారు.

ఇక, రైతులు ఎరువుల కోసమే సబ్సిడీ రూపంలో రూ.11 లక్షల కోట్లకు పైగా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. కనీస మద్దతు ధర అందించేందుకు 16 లక్షల 35 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసింది మోడీ సర్కార్.. అలాగే, కిసాన్ సమ్మాన్ నిధి పేరుతో రైతుల ఖాతాల్లో రూ.3 లక్షల 69 వేల 561 కోట్లు జమ చేశాం.. పదవ తరగతి బాగా చదివి ఉత్తీర్ణులయ్యే విద్యార్థులకు స్కూటీ ఇచ్చేందుకు ప్రయత్నిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# సర్కారు బడికి 'రాం' రాం!

మొదటిపేజీ తరువాయి

ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ (యూడీఐఎస్ఇ) నివేదికలు చెబుతున్నాయి. 2019-20 నుంచి 2023-24ల వరకు ఐదేళ్లలో దేశ వ్యాప్తంగా సర్కారు బడుల్లో నమోదైన విద్యార్థుల గణాంకాలను రెండు రోజుల కిందట కేంద్ర విద్యాశాఖ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టింది. 2021-22 సంవత్సరంలో నమోదైన విద్యార్థుల సంఖ్య.. 2023-24లోని సంఖ్యతో పోలిస్తే రెండు సంవత్సరాల్లో 1,57,50,281 మంది తగ్గారు.

**దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి..**

ఏటేటా సర్కారు బడుల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గుతోంది. 2019-20లో 13,09,31,634 మంది విద్యార్థులు దేశ వ్యాప్తంగా సర్కారు బడుల్లో ఉంటే.. 2020-21 నాటికి ఆ సంఖ్య 13,49,04,560లకు చేరింది. మరుసటి సంవత్సరం 2021-22లో 14,32,40,480 లకు పెరగ్గా ఆ తర్వాత నుంచి ఎన్‌రోల్‌మెంట్ తగ్గింది. 2022-23లో 13,62,04,917లు కాగా, 2023-24 నాటికి 12,74,90,199లకు పడిపోయినట్లు రికార్డులు చెప్తున్నా యి.

ఈ లెక్కన అత్యధికంగా రెండేళ్లలో బిహార్‌లో 45,22,871, ఉత్తరప్రదేశ్‌లో 31,88,070, రాజస్థాన్‌లో 15,30,705, మధ్యప్రదేశ్‌లో 7,57,974, తెలంగాణలో 5,23,986 మంది సర్కారు బడులకు దూరం అయ్యారు. ఒడిశా, లక్షదీప్‌లు మినహా దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల జనాభాను బట్టి పలు రాష్ట్రాల్లో ఎన్‌రోల్‌మెంట్ గణనీయంగా తగ్గింది.

**ఉమ్మడి వరంగల్‌లో మూతబడులు**

రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలు మొత్తం 18,254 ఉండగా.. వాటిల్లో 6,90,816 మంది విద్యార్థులు ఉన్నారు. అంటే ఒక్కో బడిలో సగటు పిల్లల సంఖ్య 38 మాత్రమే. ఏకంగా 1,864 ప్రాథమిక పాఠశాలల్లో ఒక్క విద్యార్థి లేనట్లు అప్పట్లో అధికా రులు ప్రకటించడం గమనార్హం. కాగా ఉమ్మడి వరంగల్‌లోనూ 298 వరకు ప్రభుత్వ పాఠశాల లు మూత బడినట్లు అధికారులు పేర్కొన్నారు. సర్కారు బడుల్లో సంఖ్య తగ్గడానికి గురుకు లాలు, మోడల్ స్కూళ్లు కారణమవగా.. ఏమాత్రం ఆర్థిక స్తోమత లేని వారు, గురుకులాల్లో సీట్లు దక్కని వారు పాఠశాల విద్యాశాఖ పరిధిలోని



ప్రభుత్వ, మండల, జిల్లా పరిషత్తు బడుల్లో చేరుతున్నారని ఉపాధ్యా యులు చెప్తున్నారు.

కొంతమంది తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువులో నాణ్యత తక్కువగా ఉంటుందని భావించి, ప్రైవే టు పాఠశాలలకు ప్రాధాన్యం ఇస్తున్నారన్న ప్రచారం కూడా ఉంది. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం, ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలు ఉండటం వల్ల కూడా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపడానికి ఇష్టపడటం కూడా సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి కారణంగా చెప్తున్నారు.

# కేసీఆర్ కు ఉచ్చు బిగుస్తోందా..?

- కాళేశ్వరం కమిషన్ స్పష్టం చేసింది.. కేసీఆర్ దోషి
- కార్ రేస్‌లో కేటీఆర్ అవినీతికి పాల్పడ్డాడు
- బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్రానికి ప్రమాదకరం.. మేము మేల్కొని ఆపించాం
- కాంగ్రెస్‌లో గ్రూపులు పార్టీ బలం : మహేష్ గౌడ్

హైదరాబాద్ ఆగస్టు 02 (ప్రజాస్వరం):

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ శనివారం కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ ఇచ్చిన నివేదికను ప్రస్తావిస్తూ, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నేరుగా తప్పుబట్టారు. "కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ స్పష్టంగా చెప్పింది - కేసీఆర్ దోషి. ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలు వృథా చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడు," అని ఆరోపించారు.

ఇంజనీర్లు సూచించిన సాంకేతిక అంశాలను పక్కన పెట్టి, తన స్వార్థ ప్రయోజనాల కోసం కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నాడని విమర్శించారు. "తనకు ఇష్టం ఉన్న చోటే ప్రాజెక్టు కట్టాలని ఆదేశాలు ఇచ్చాడు. ఇప్పుడు రెండే పిల్లర్లు కుంగాయని అంటున్నారు... ఇది చిన్న విషయం కాదు," అని అన్నారు.

"ఈ కార్ రేస్‌లో కేటీఆర్ అవినీతికి పాల్పడలేదా? ప్రభుత్వ సొమ్ము తిన్న వారు కక్కక తప్పదు," అని హెచ్చరించారు. అలాగే, "సుతి లేని సంసారం చేసి 8 లక్షల కోట్లు అప్పు చేశావు. కేసీఆర్ కుటుంబం అంటే అబద్ధాల పుట్ట," అని తీవ్రంగా దుయ్యబట్టారు.

"మీ చేతకానితనం వల్ల బనకచర్ల ప్రాజెక్టు వస్తోంది. మేము మేల్కొని ఫిర్యాదు చేశాకే ప్రాజెక్టు పనులు ఆగాయి," అని తెలిపారు. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి శాశ్వత నష్టం కలిగించే అవకాశం ఉందని పేర్కొన్నారు. "కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు సహజం. గ్రూపులు ఉండాలి. పాత నీరు, కొత్త నీరు కలిసే పార్టీ బలంగా ఉంటుంది," అని వ్యాఖ్యానించారు.

ఎన్నికల సమయంలో అందరూ ఒక్కటై పార్టీ విజయం కోసం పనిచేస్తారని స్పష్టం చేశారు. "గ్రూపుల వల్ల పార్టీకి నష్టం జరగకుండా చూసుకోవడం మా బాధ్యత," అని చెప్పారు.



# 50 ట్రిప్స్.. జీరో రిజల్ట్స్..!

- హస్తిన యాత్రలో రేవంత్ రెడ్డి అర్ధశతకం సాధించారు..
- తెలంగాణ రాష్ట్రాన్ని ఫైల్స్‌తో కాకుండా.. ఫ్లైట్ బుకింగ్స్‌తో నడిపిస్తున్నారు..
- రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కావాలి.. ఢిల్లీకి యాత్రలు చేసే టూరిస్ట్ సీఎం కాదు: కేటీఆర్

హైదరాబాద్ ఆగస్టు 02 (ప్రజాస్వరం):

హస్తిన యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి అర్ధశతకం సాధించారు.. 50 ట్రిప్స్.. జీరో రిజల్ట్స్ అని పేర్కొంటూ సీఎంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెటైర్లు వేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఫైల్స్‌తో కాకుండా... ఫ్లైట్ బుకింగ్స్‌తో రేవంత్ రెడ్డి నడిపిస్తున్నారు. రేవంత్ ఢిల్లీ యాత్రలకు.. తెలంగాణకు ఏ సంబంధం లేదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ పాలన చేపట్టాక రేవంత్ చేసిన మూడు పనులు ఇవే.. మొదటి పని - ఫ్లైటు టికెట్ బుక్ చేయడం! రెండో పని - ఢిల్లీకి పోవడం! మూడో పని - ఖాళీ చేతులతో తిరిగి రావడం! అని కేటీఆర్ పేర్కొన్నారు. రైతన్నలు ఇబ్బందులను తట్టుకుని పండించిన పంటలకు మార్కెట్లో మద్దతు ధర లేదు.. రైతులు పొలాల్లో జల్లడానికి యూరియా లేదు.. సాగునీళ్లు రావు.. తాగునీళ్లు లేవు.. కాళేశ్వరం ఎత్తిపోతల మరమ్మతు పనులు జరగకుండా అడ్డుకుంటూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నామన్న సోయి లేదు. బనకచర్ల నిర్మాణంతో తెలంగాణ శాశ్వతంగా నష్టపోతుందన్న ఆలోచన లేదు అని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.

రెండు లక్షల ఉద్యోగాల ఊసు లేదు.. జాబ్ క్యాలెండర్ల జాడ లేదు. రుణమాఫీ కాలేదు - రైతు భరోసా రాలేదు. తులం బంగారం ఊసు లేదు.. రూ.4 వేల ఫించన్ జాడ లేదు. గురుకులాల గోడు పట్టదు - గురుకుల విద్యార్థుల ఆకలి కేకలు వినపడడం లేదు. కానీ రేవంత్ రెడ్డి 3 రోజుల్లో 3 ఫ్లైట్‌లు ఎక్కుతున్నాడు.. దిగుతున్నాడు. "ఒక్కసారి కాదు.. రెండు సార్లు కాదు.. 50 సార్లకు చేరిన హస్తిన యాత్ర. కానీ తెచ్చింది ఏమీ లేదు! శుష్కప్రియాలు.. శూన్య హస్తాలు. అయిననూ పోయి రావలె హస్తినకు అని పేర్కొంటూ రేవంత్‌పై కేటీఆర్ ధ్వజమెత్తారు.

కానీ ఢిల్లీ యాత్రలతో మన రాష్ట్రానికి వచ్చిందేమిటి?? నో ప్రాజెక్ట్, నో ఫండింగ్, నో ప్యాకేజీ.. దానికి బదులు దక్కింది మాత్రం... ఫోటో షూట్లు, వీడియోలు. విందు రాజకీయాలు! అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పాలించే ముఖ్యమంత్రి కావాలి. ఢిల్లీకి యాత్రలు చేసే టూరిస్ట్ సీఎం కాదు! అని కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు.



# డ్రగ్స్ తీసుకుంటే వణుకు పుట్టిస్తాం

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్రీడా పాలసీ ద్వారా క్రీడల్లో రాజకీయ జోక్యం తగ్గుతుందని వ్యాఖ్యానించారు. అందుకే పబ్లిక్, ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ పాలసీని రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి చాలా పరిమితమైన పాత్ర విధించామన్నారు. 'చాలా లోతుగా ఆలోచించి తెలంగాణ క్రీడా పాలసీని తీసుకొచ్చాం. ఇప్పటి వరకూ రాష్ట్రానికి క్రీడా విధానం ఏది లేదు. క్రీడా పాలసీ లేకపోవడంతో యువత పెడదారి పడుతోంది. ఈ మధ్య కాలంలో తెలంగాణలో డ్రగ్స్, గంజాయి కేసులు బాగా పెరిగాయి. అందుకే నియంత్రణకు ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేశాం. దేశంలో క్రీడలను ప్రోత్సహించకపోవడం వల్ల యువత డ్రగ్స్‌కు అలవాటు పడే ప్రమాదం ఉన్నది. తెలంగాణ చైతన్యవంతమైన గడ్డ. తెలంగాణ ఉద్యమంలో యువత ముందుండి పోరాడారు. అలాంటి యువత ఇప్పుడు వ్యసనాల బారిన పడుతున్నారు. క్రీడల్లో తెలంగాణ ప్రపంచంతోనే పోటీ పడేలా క్రీడా పాలసీని తీసుకొస్తున్నాం. క్రీడలతో పాటు వివిధ రంగాల్లో విజయవంతమైన వారితో బోర్డు ఏర్పాటు చేశాం. 1956లో జరిగిన ఒలంపిక్స్‌లో నాలుగో స్థానం సాధించిన ఫుట్ బాల్ జట్టులో హైదరాబాద్‌కు చెందిన వారు 9 మంది ఉన్నారు. అజారుద్దీన్, వీవీఎస్ లక్ష్మణ్, రవికాంత్ రెడ్డి, సిరాజ్, నిక్కత్ జరీన్, దీప్తి లాంటి అనేక మంది క్రీడాకారులు తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. సిరాజ్, నిక్కత్ జరీన్‌కు గ్రూప్ వన్ ఉద్యోగంతో పాటు హైదరాబాద్‌లో ఇంటి స్థలం ఇచ్చి ప్రోత్సహించాం. పారా ఒలంపిక్స్‌లో రాణించిన దీప్తికి కోటి రూపాయల నగదు బహుమతితో పాటు ఇంటి స్థలం ఇచ్చాం' అని రేవంత్ రెడ్డి చెప్పారు.


**ఒలింపిక్స్ నిర్వహణకు సిద్ధం**

'చదువులోనే కాదు క్రీడల్లో రాణించినా రాష్ట్ర ప్రభుత్వం గుర్తిస్తుందనే సందేశం ఇచ్చాం. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల క్రీడా మైదానాలు ఫంక్షన హాల్స్‌గా మారాయి. సన్‌బర్న్ లాంటి ఈవెంట్స్‌కు వేదికగా మారాయి. తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేస్తున్నాం. 140 కోట్ల జనాభా ఉన్న భారతదేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క గోల్డ్ మెడల్ రాకపోవడం దేశానికే అవమానం. ఒలింపిక్స్‌లో దేశానికి 71వ స్థానం రావడం అందరూ ఆలోచించాల్సిన విషయం. దక్షిణ కొరియాలో స్పోర్ట్స్ యూనివర్సిటీకి 16 బంగారు పతకాలు వచ్చాయి. ఒక్క అమ్మాయే 3 పతకాలు గెలుచుకున్నది. తెలంగాణను క్రీడలకు వేదిక చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం. విజన్ డాక్యుమెంట్ 2047లో స్పోర్ట్స్ పాలసీకి చాప్టర్ కేటాయించాం. నేషనల్ గేమ్స్, కామన్వెల్త్ గేమ్స్, వరల్డ్ మిలటరీ గేమ్స్‌ను నిర్వహించిన చరిత్ర హైదరాబాద్‌కు ఉన్నది. వచ్చే ఒలింపిక్స్ నిర్వహణకు సిద్ధమని ప్రకటించాం. కానీ, అందులో ఒక్క పతకం కూడా రాకపోతే మొహం ఎక్కడ పెట్టుకుంటాం? 2026లో ఖేల్ ఇండియా నిర్వహణకు అవకాశం ఇవ్వాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరాం. ఒలింపిక్స్‌లో రెండు విభాగాల నిర్వహణకు సిద్ధమని కేంద్రానికి తెలిపాం. తెలంగాణ క్రీడా విధానం కేవలం ఒక కాగితం కాదు.. బంగారు రేకులతో రాసిన పత్రం. ఒలింపిక్స్‌లో పతకం తేవడమే లక్ష్యంగా పనిచేస్తాం. క్రీడాలకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయిస్తాం' అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అగసార నందిని, నిశిక అగర్వాల్, ధనుష్ శ్రీకాంత్, పవన్ కల్యాణ్, సాయి తేజలకు ప్రభుత్వం తరపున ఆర్థికసాయం అందచేయడంతో పాటు కోచ్‌గా శివ కుమార్‌ను నియమించారు.



# ట్రంప్ విమర్శలకు మోదీ కౌంటర్

- త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా భారత్ అవతరిస్తుందన్న ప్రధాని
- 2028 నాటికి మూడో స్థానం ఖాయమంటున్న మోర్గాన్ స్టాన్లీ నివేదిక
- ప్రగతి ఫలాలు నిరుపేదలకూ అందుతున్నాయని మోదీ వ్యాఖ్య
- ప్రపంచ వృద్ధిలో 16 శాతానికి పైగా వాటా భారత్‌దేనని స్పష్టీకరణ



న్యూఢిల్లీ ఆగస్టు 02 (ప్రజాస్వరం):

భారత ఆర్థిక వ్యవస్థ 'చచ్చిపోయింది' (డెడ్ ఎకానమీ) అంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర విమర్శలపై ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బదులిచ్చారు. భారత్ త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించబోతోందని, విమర్శలకు గణాంకాలే సమాధానం చెబుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం భారత, అంతర్జాతీయ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.

ఇటీవల ట్రినిడాడ్ అండ్ టొబాగో పర్యటనలో ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధాని మోదీ ఈ విషయంపై స్పందించారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని ఆయన స్పష్టం చేశారు. "భారత్ సాధిస్తున్న వృద్ధి, ప్రగతి ఫలాలు దేశంలోని నిరుపేదలకు, అట్టడుగు వర్గాలకు సైతం అందుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు దీనికి నిదర్శనం" అని మోదీ పేర్కొన్నారు.

ప్రధాని మోదీ వ్యాఖ్యలకు అంతర్జాతీయ ఆర్థిక సంస్థల నివేదికలు కూడా బలం చేకూరుస్తున్నాయి. ప్రముఖ సంస్థ మోర్గాన్ స్టాన్లీ 2025లో విడుదల చేసిన నివేదిక ప్రకారం, 2028 నాటికి భారత్ ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని అంచనా వేసింది.

గతంలో ఘనా వంటి దేశాల్లో పర్యటించినప్పుడు కూడా మోదీ ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ప్రపంచ వృద్ధిలో భారత్ వాటా దాదాపు 16 శాతంగా ఉందని, స్టార్టప్ వ్యవస్థలో ప్రపంచంలోనే మూడో స్థానంలో నిలిచిందని ఆయన గుర్తుచేశారు. యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) వంటి డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు కేవలం భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు తెచ్చాయని వివరించారు.

ఆత్మనిర్భర్ భారత్, దేశీయ తయారీకి ప్రోత్సాహకాలు, డిజిటల్ మౌలిక వసతుల బలోపేతం వంటి ప్రభుత్వ విధానాలు ఈ ఆర్థిక ప్రగతికి పునాదులు వేశాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. జర్మనీ, జపాన్ వంటి దేశాలను అధిగమించి భారత్ ముందుకు సాగుతున్న తరుణంలో ట్రంప్ వంటి విమర్శకులకు ప్రధాని మోదీ గణాంకాలతోనే సమాధానం ఇచ్చారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్రం కొర్రీలు

- నిబంధనల పేరిట అడ్డగింతలు
- ఇండ్ల నిర్మాణానికి కేంద్రంపై ఆధారపడలేదు
- కేంద్రం సహకరించకున్నా ఇండ్ల నిర్మాణం ఆగదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ ఆగస్టు 02 (ప్రజాస్వరం):

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కేంద్రం అనేక కొర్రీలు పెడుతోందని, నిబంధనల పేరిట అడ్డుకుంటోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శలు చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియాతో ఇష్టాగోష్టిగా శనివారం మాట్లాడుతూ.. ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడలేదని, కేంద్రం అనేక నిబంధనలతో కొర్రీలు వేస్తోందన్నారు. కేంద్రం సహకరించకపోయినా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఆగబోదని ఆయన స్పష్టంచేశారు. ఒక్కో ఇంటికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.72 వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.52 లక్షలు కేంద్రం ఇస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోందని మంత్రి స్పష్టంచేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంత క్లిష్టంగా ఉన్నా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. కేంద్రం నుంచి అరకొర సహాయంపై ఆధారపడకుండానే రాష్ట్రంలో అనుకున్న ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. కేంద్రం సూచించిన విధంగా రీసర్వే కూడా చేపట్టామని, ఇది తుది దశలో ఉందన్నారు. వాస్తవానికి లబ్ధిదారుల ఎంపికలో కేంద్ర నిబంధనల కంటే రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలే పకడ్బందీగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఇండ్ల నిర్మాణ పనులు కూడా ఆశించిన స్థాయిలో పురోగతిలో ఉన్నాయని సంతృప్తి వ్యక్తంచేశారు. ఒక దశ, దిశ లేకుండా గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించిందని, వీటిలో చాలా వరకు అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్నాయని, కనీస వసతులు కూడా లేవన్నారు. వీటన్నింటికీ అవసరమైన మరమ్మతులు చేపట్టి లబ్ధిదారులకు కేటాయించబోతున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. భూ భారతికి సంబంధించి వచ్చిన దరఖాస్తుల్లో ప్రధానంగా సాదాబైనామాలకు సంబంధించినవే ఉన్నాయని, ఈ అంశం హైకోర్టు పరిధిలో ఉందని కోర్టు తీర్పు రాగానే పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసి ఉంచామన్నారు.

# ఢిల్లీకి 500 సార్లు వెళ్తాం..

- మీకు ఎందుకు బాధ
- ప్రజల సమస్యల పరిష్కారానికే ప్రయాణం
- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్

హైదరాబాద్ ఆగస్టు 02 (ప్రజాస్వరం):

ప్రజల సమస్యలు పరిష్కారం, రాష్ట్ర అభివృద్ధి కొరకు సీఎం అవసరమైతే 500 సార్లు ఢిల్లీకి వెళ్తారని, ఇందులో తప్పేమున్నదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఫైర్ అయ్యారు. బీఆర్ ఎస్ నాయకులు ఢిల్లీ వెళ్లడం ఎదో తప్పు అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..కేటీఆర్ లాగా దొంగతనంగా ఢిల్లీకి పోయే పద్ధతి రేవంత్ రెడ్డికి తెలియదన్నారు. హైదరాబాదులో పుట్టిన బీఆర్ ఎస్ పార్టీ , దొంగ సాటుగా ఢిల్లీ పోయి మోడీని,అమిత్ షా, సీఎం రమేష్ ను కలిసి విలీనం చేయాలని కుట్రలు పన్నారని, కానీ సీఎం రేవంత్ రెడ్డి ఆ తరహాలో వ్యవహరించడం లేదన్నారు. తెలంగాణ ప్రజలు, తెలంగాణ సమాజం కోసం రేవంత్ రెడ్డి ఎన్నిసార్లైనా ఢిల్లీకి వెళ్తారని, ఇందులో ఎలాంటి తప్పు లేదన్నారు. నీళ్లు, నిధులు నియామకాలను తన కుటుంబానికి మలుచుకున్న కేసీఆర్ కుటుంబానికి శ్రీనివాస్ గౌడ్ వత్తాసు పలుకుతున్నాడన్నారు. బనకచర్ల సంతకాల సమయంలో శ్రీనివాస్ గౌడ్ మంత్రిగా ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. గోదావరి మీద కాళేశ్వరం కట్టి నిధులను దోచుకున్నప్పుడు శ్రీనివాస్ కూడా మాట్లాడలేదన్నారు. రామచంద్ర రావు స్టేట్మెంట్లు తన అజ్ఞానాన్ని తానే చెప్పుకుంటట్లుగా కనిపిస్తుందన్నారు. గోదావరి, కృష్ణ నది జల జగడాల శాశ్వత పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వీలైతే సహకరించాలని, లేదంటే తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని సూచించారు.




# ఇంటింటికి సంజయన్న రాఖీ

**పోస్టర్ విడుదల చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్**

కరీంనగర్ (ప్రజాస్వరం) :

మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో గన్నేరువరం మండలం లోని ప్రతీ గ్రామంలో ఇంటింటికి రాఖీ అందించే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న కార్యక్రమానికి సంబందించిన పోస్టర్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతులమీదుగా కరీంనగర్ లో శనివారం పోస్టర్ విడుదల చేసారు. అన్నా చెల్లెళ్ళ అనుబందానికి ప్రతీక గా నిలుస్తున్న రాఖీ పండగ ప్రాముఖ్యత ను పెంచడమే లక్ష్యం గా రాఖీ లతో పాటు మహాశక్తి దేవాలయంలో అమ్మవార్ల సన్నిధి లో ప్రత్యేక పూజలు చేసిన పసుపు, కుంకుమ పంపిణీ చేస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు జగన్ రెడ్డి తెలిపారు. మహిళల పట్ల జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేవిధంగా,సమాజం లో అనుబందాలను మర్చిపోతున్న తరుణంలో ఇటువంటి కార్యక్రమం చేపట్టడం గొప్ప విషయమని కేంద్ర మంత్రి కొనియాడారు. అనుబందాలను గుర్తుచేసుకునే విదంగా ఈ రాఖీ పంపిణీ కార్యక్రమాన్ని గత మూడేళ్లుగా నిర్వహిస్తున్నట్లు జగన్ రెడ్డి తెలిపారు. కలకాలం నిలిచిబోయే అనుబందాన్ని మర్చిపోలేని రాఖీ పండగ రోజు రాఖీ లను మండల ప్రజలందరికీ అందించే కార్యక్రమాన్ని చేపట్టిన ముత్యాల జగన్ రెడ్డి ని కేంద్రమంత్రి బండి సంజయ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పుప్పాల రఘు, సొల్లు అజయ్ వర్మ, వరాల జ్యోతి,బండారు గాయత్రి, మాసం గణేష్, తాడూరి కిరణ్ రెడ్డి, బామండ్ల రాజు, మునిగంటి సత్తయ్య, పుల్లెల రాము తదితరులు పాల్గొన్నారు.







# కోదండ రామాలయం వద్ద పరిస్థితి ఉద్రిక్తత...


- కోదండ రామాలయం వద్ద పరిస్థితి ఉద్రిక్తత...
- ఆలయాన్ని ఎండోమెంట్ స్వాధీనాన్ని అడుకున్న బీజేపీ, హిందూ సంఘాలు..
- గుడి స్వాధీనాన్ని వాయిదా వేసినట్లు వెల్లడించిన దేవాదాయ ఇన్స్పెక్టర్...

మెదక్ ఆగస్టు 01 (ప్రజా స్వరం)

దేవాదాయ కమిషనర్ ఉత్తర్వుల మేరకు మెదక్ కోదండ రామాయణం దేవస్థానాన్ని ఎండోమెంట్ పరిధిలోకి తీసుకోవడానికి దేవాదాయ ఇన్స్పెక్టర్ రంగారావు సిబ్బందితో రామాలయానికి చేరుకుగా స్థానిక ఆలయ కమిటీ సభ్యులు, హిందూ సంఘాల బాధ్యులు అక్కడికి చేరుకొని వారిని అడ్డగించారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య పరస్పరం వాగ్వాదం చోటు చేసుకుంది. అప్పటికే అక్కడ ఉన్నటువంటి పోలీసులు ఇరువురిని సముదాయించారు. దీంతో పరిస్థితులు సర్దుమనిగాయి. అనంతరం ఈ సందర్భంగా దేవాదాయ ఇన్స్పెక్టర్ రంగారావు మాట్లాడుతూ దేవదాయశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మెదక్ కోదండ రామాలయం నీకు దేవాదాయశాఖ పరిధిలోకి తీసుకునేందుకు వచ్చామన్నారు. ఇప్పటికే రెండు సార్లు నోటీసులు ఇవ్వడం జరిగిందని, అనివార్య యొక్క కారణాల వల్ల ఈ కార్యక్రమాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు.







# పెండింగ్ చలాన్ లు చెల్లించాలి : సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్

సిద్దిపేట (ప్రజా స్వరం) :

రాజీవ్ రహదారి పొన్నాల వై జంక్షన్ వద్ద సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ సుమన్ కుమార్, ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ విజయ్ భాస్కర్, ట్రాఫిక్ సిబ్బందితో కలిసి రాజీవ్ రహదారి పొన్నాల వై జంక్షన్ వద్ద ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనాల గురించి తనిఖీ నిర్వహించారు. గత కొన్ని రోజుల నుండి ఈ చాలన్ కేసులు ఓవర్ స్పీడ్, విత్ఔట్ సీట్ బెల్ట్, విత్ఔట్ సీట్ హెల్మెట్, త్రిబుల్ రైడింగ్. పెండింగ్ ఉన్న వాహనాలు గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. 450 వాహనాలపై, పెండింగ్ ఉన్న ఈ చాలన్ కేసులు గుర్తించి,వాహనాల యజమానులుతో పేటీఎం, ఈ చాలన్ ఆన్లైన్ యాప్ ద్వారా జరిమానాలు కట్టించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపి సుమన్ కుమార్ మాట్లాడుతూ. తరచుగా ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనాల గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. 3 కానీ అంతకంటే ఎక్కువ ఈ చాలన్ పెండింగ్ ఉన్న వాహనదారులు వారి ఫోన్ నెంబర్లకు మెసేజ్ వస్తుంది. అది చూసుకొని వెంటనే పేటీఎం, మీసేవ, ఫోన్ పే, ఈ చాలన్ ఆన్లైన్ యాప్ ద్వారా, బ్యాంకు ద్వారా ఆన్ లైన్ లో జరిమానా చెల్లించాలని సూచించారు. మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించి నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించే క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ప్రమాదాల నివారణ గురించి అధిక వేగంగా మరియు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.





# రైతులకు అండగా మోదీ ప్రభుత్వం : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి


రంగారెడ్డి (ప్రజాస్వరం ) :

రైతులకు అండగా మోదీ ప్రభుత్వం ఉందని రైతులకు పీయం కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడత ద్వారా రూ 20500 కోట్లు నిధుల కేటాయింపు జరిగిందని కేంద్ర మంత్రి గంగా పురం కిషన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో ని రైతు వేదికలో పీయం కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడత ద్వారా రూ 20500 కోట్లు నిధుల కేటాయింపు కార్యక్రమానికి కేంద్ర మంత్రి గంగా పురం కిషన్ రెడ్డి ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి హజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతు అకౌంట్ లలో నిధులను సమకూరుస్తున సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మోదీ సందేశంలో పూర్తిగా వివరించడం జరిగింది. దేశంలో జరిగిన అనేక విషయాలను అయన వివరించారు. మన దేశం ఈ నాలుగవ అతి పెద్ద ఆర్థిక దేశం గా ఎదిగిందని భారత్ దేశం ఆర్థికంగా ఈ స్థాయిలో సాధించడం ఏంటి అని మిగతా దేశాలు ఆలోచిస్తున్నాయని అన్నారు.మనం అభివృద్ధి చెందుతుంటే అనేక అభివృద్ధి చెందిన దేశాలు జీర్ణించుకోలేక పోతున్నాయన్నారు. కరోనా కు మందు తయారు చేసి ఉచితంగా వ్యాక్సిన్ ప్రపంచ దేశాలకు పంపడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో ప్రకృతి వైపరీత్యాలు వస్తే ప్రపంచ దేశాల వైపు మనం చూసే పరిస్తితి ఉండే కానీ ఇప్పుడు భారత్ ఆ స్థితిలో లేదని పాల ఉత్పత్తి లో మనం ముందు ఉన్నామన్నారు. భారత్ కు వ్యతిరేకంగా మన వాల్లే మాట్లాడటం బాధాకరమన్నారు. మన బడుగు బలహీన వర్గాలు కోసం అందరం పనిచేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. ధాన్యం కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం నుండే నిధులను ఇవ్వడం జరుగుతుందన్నారు. కేద్రం 26 వేల కోట్లా రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. ఎరువుల ధర పెరగని దేశం మన భారత దేశమేనని చెప్పారు. సబ్సీడీ ద్వారా ఒక బస్తాకు 2600 రూపాయలు యురియాకి కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని కిసాన్ సమ్మాన్ నిధి ప్రతి నాలుగు నెలల ఒకసారి పంట కోసం డబ్బులు వేయడం జరుతుందన్నారు. కిసాన్ క్రెడిట్, పంటల సమగ్ర భీమా పథకం ,రైతు సంక్షేమ కోసం మోడీ కృషి చేస్తున్నారన్నారు. పొదుపు సంఘాలకు ఎలాంటి ఆలస్యంగా కల్గకుండా రుణాలను ఇవ్వాలని అదేశించడం జరిగిందని అన్నారు.గ్రామ గ్రామానికి కేద్రం నిధుల నుండి రోడ్లు వేయడం జరుగుతుందనిని మన దేశ ఆర్థిక వ్యవస్థను, రైతును కాపాడే బాధ్యత మనదేనన్నారు. వర్షపు నీరును కాపాడి భూగర్భ జలాలను కాపాడుకోవాలని వ్యవసాయం లో మార్పులు ఎంతో అవసరం ఉందన్నారు. ప్రతి రైతుకు కేంద్ర ప్రభుత్వం తోడ్పాటు కల్పిస్తుందని అన్నారు

# యాపర్లలో బేస్మెంట్ చేసిన మూడు రోజులకే బిల్లు.

**యాపర్ల రాంరెడ్డి.**

వనపర్తి,ఆగస్టు 02(ప్రజాస్వరం):



పెబ్బేరు మండలం యాపర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి బేస్మెంట్ చేసిన మూడు రోజులకే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ అయ్యిందని పెబ్బేరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు యాపర్ల రామ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యాపర్ల గ్రామానికి చెందిన జొల్లు మన్నెమ్మకు ఎమ్మెల్యే మెగా రెడ్డి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో నిర్మాణం చేపట్టిన మూడు రోజుల్లోనే అధికారులు లక్ష బిల్లు చేసి లబ్ధిదారులకు భరోసా కల్పించడంతో రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంపై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడిందని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే మెగా రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి మరింత కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు. లబ్ధిదారుకు మూడు రోజుల వ్యవధిలోనే బిల్లు వారి ఖాతాలో పడడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మెగా రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి ఎంపిక.

పెద్దమందడి,ఆగస్టు 02(ప్రజాస్వరం):

మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాలకు చెందిన ఉద్యాన డిప్లమా కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి శివకుమార్ తెలంగాణ రాష్ట్ర స్థాయి షాట్ పుట్ పోటీలకు ఎంపిక అయ్యాడని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు.గత నెల 29న, వనపర్తిలో డాక్టర్ బాలకృష్ణయ్య క్రీడా మైదానంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ లో పాల్గొని అండర్ 20 కేటగిరిలో షాట్ పుట్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచి తెలంగాణ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఆగస్టు 3, 4 తేదీలలో హనుమకొండ JN మైదానంలో జరిగే అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు, కళాశాలకు మంచి పేరు, ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు.కార్యక్రమంలో డాక్టర్ షహనాజ్,పాలిటెక్నిక్ ఓ ఎస్ ఏ విద్య,ఫిజికల్ డైరెక్టర్ మహేష్ లు పాల్గొన్నారు.





## ముస్లిం ఈదుగా కమిటీ చైర్మన్ తొలగిస్తున్నట్లు వచ్చిన వార్తలు పూర్తిగా అవాస్తవం : ఈద్గా కమిటీ చైర్మన్ యూసుఫ్ ఖాద్రి

**జవహర్ నగర్, ఆగస్టు 2 (ప్రజా స్వరం) :**


జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దివ్యాంగుల కాలనీ సమీపంలోని ముస్లిం ఈద్గా కమిటీ చైర్మన్ యూసఫ్ ఖాద్రిని తొలగిస్తున్నట్లు శుక్రవారం జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ, పురాణ ఈద్గా కమిటీ పేరుతో పలు పత్రికలలో వచ్చిన ప్రకటన పూర్తిగా అబద్ధమని దివ్యాంగుల కాలనీ ఈద్గా కమిటీ చైర్మన్ యూసఫ్ ఖాద్రి అన్నారు శనివారం బాలాజీ నగర్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...ఈద్గాకు సంబంధం లేని వ్యక్తులు వారి ఇష్టానుసారంగా ఇలాంటి ప్రకటనలు చేశారని వీటిని ఎవరు నమ్మవద్దని ముస్లింలను అయోమయాన్ని గురి చేసేందుకే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారన్నారు 2010 సంవత్సరం నుంచి ఈద్గాను పూర్తిస్థాయిలో దాతల సహకారంతో అభివృద్ధి చేస్తున్నానని ఇప్పటివరకు ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన అన్ని అనుమతులను తాను తీసుకున్నానని కావాలనే కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని వాటిని నమ్మవద్దని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఖాద్రి,ఇమ్రాన్,ముక్తార్ ఖాన్, మహమ్మద్ మోసిన్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ లో భారీగా చేరికలు

**నర్సాపూర్ / వెల్దుర్తి (ప్రజా స్వరం) ;**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ వెల్దుర్తి మండల్ ఏదులపల్లి గ్రామంలో మెదక్ జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు దాసు నేతృత్వంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు గౌరవ మాధవనేని రఘునందన్ రావు చేతుల మీదగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉమ్మడి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ తో పాటు గ్రామ యువకులు పెద్దలు భారీ సంఖ్యలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ , మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ , రాష్ట్ర ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ , ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సతీష్ , సీనియర్ నాయకులు పెద్ద రమేష్ గౌడ్ , శ్రీనివాస్ గౌడ్ , సంఘసాని సురేష్ ,వెలమకన్య రాజేందర్ ,రాములు నాయక్ , గుండం శంకర్ , బాదే బాలరాజు ,రంజిత్ రెడ్డి , చెంది నరసింహులు , శేఖర్ గౌడ్ ,నరేష్ ,రాజుగారు రామ్ రెడ్డి , నవీన్ ,జనార్ధన్ రెడ్డి ,అశోక్ ,సదుల్లా ,వెంకట్ ,అర్జున్ ,బాలకిషన్ , మల్లేశం , శివ రాములు ,ఆంజనేయులు గౌడ్ , బీజేపీ జిల్లా సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు,బీజేవైఎం నాయకులు బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎండోమెంట్ లోని దేవాలయాలకు దీప వైవేద్యాలకు డబ్బులు లేవు..

- ఒకరిద్దరు తప్పు చేస్తే దేవాలయానికి నష్టం చేయొద్దు...
- ఎంపీ రఘునందన్ రావు..

**మెదక్ ఆగస్టు 02 (ప్రజా స్వరం)**





మెదక్ జిల్లా కేంద్రం కోదండ రామాయణంను దేవాదాయ శాఖ అధికారులు హుండీ, ఫంక్షన్ హాల్ ను తాళం వేసి వేశారు. విషయం తెలుసుకున్న ఎంపీ రఘునందన్ రావు రామాలయాన్ని సందర్శించారు. మొదటగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2008లో వేణుగోపాల స్వామి దేవాలయాన్ని దేవాదాయ, ధర్మాదాయ శాఖలో కలిపారని, ఇప్పటి వరకు ఆ దేవాలయానికి కనీస అభివృద్ధి, దీపదూప నైవేద్యాలకు సైతం నోచుకోలేకపోతుందన్నారు. దేవాదాయ శాఖలో ఉన్న దేవాలయాలకు దూప దీప నైవేద్యాలకు ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వడం లేదన్నారు. ఎక్కడైనా దేవాలయాలను నాలుగు కలిసి అభివృద్ధి చేసి, ఆర్థికంగా బలపడుతున్న సమయంలో ముందుగా వచ్చేది దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు అన్నారు. ఇక్కడ ప్రభుత్వంతో పంచాయతీ కాదని, నివేదికలో తప్పు ఏదైనా ఉంటే చూడాలని, ఎవరైనా గుడి సొమ్మును తిన్నట్లయితే వారిని దేవుడు చూసుకుంటాడని, ఏదైనా డబ్బుల్లో అవకతవకలు జరిగి ఉంటే లెక్కలు అడగాలని, కమిటీలు బాగోలేకపోతే రెండేళ్లకో, మూడేళ్ల కో ఒకసారి మార్చుకోవాలని, ఏదైనా ఉంటే కూర్చొని మాట్లాడుకోవాలి తప్ప ఏదో కుంటి సాకు చూపించి, వేణుగోపాల స్వామి గుడి నీ ఎండోమెంట్ లోకి తీసుకున్నట్టు 2025 లో కోదండ రామాలయాన్ని ఆధీనంలోకి తీసుకోవాలని చూస్తే జగత్ రక్షకుడు శ్రీరామచంద్రుడు కాబట్టి ఆయనే కాపాడుకుంటానన్నారు. ఈ గుడి కోసం మెదక్ ఎంపీ రఘునందన్ ఆ శ్రీరామచంద్రుడి పేరు పెట్టుకున్నందుకు ఇక్కడి దాకైనా బరాబర్ నిలబడతానన్నారు. దేవాలయానికి సంబంధించి ఎవరైనా తప్పు చేస్తే విచారణ కమిటీ సిద్ధంగా ఉంటుందని, విచారణ జరిపి తప్పని తేలితే వారిని శిక్షిద్దామన్నారు. కానీ ఎవరో ఒకరిద్దరు తప్పు చేస్తే దాన్ని తీసుకొచ్చి దేవాలయానికి నష్టం చేసే పని చెయ్యొద్దన్నారు. ఈ విషయాన్ని సంబంధిత మంత్రి, కమిషనర్ తో మాట్లాడి ఇది అన్యాయమని చెబుతామన్నారు. గుడి విషయంలో తొందరపడి తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని, కేసులు ఎండోమెంట్ అధికారులకు గుడికి సంబంధించిన లెక్కలు, ఇంకేమైనా వివరణ కావాలన్నా ఒక పది రోజులు సమయం ఇచ్చి చెప్పాలని అన్నారు. అందరం కూర్చుని సామాన్యంగా పరిష్కరించుకోదామని తప్ప దేవాలయాల పేరిట ఇలాంటి దుష్కార్యాలకు పాల్పడితే రామభక్తులు, భాజపా కార్యకర్తలు వెనక్కి తగ్గదన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యేల చర్యలు కలెక్టర్.

- అంగన్వాడి కేంద్రాలలో ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలి.
- జిల్లాలో అంగన్వాడీలు,ప్రాథమిక పాఠశాలలు బలోపేతం చేసే దిశగా కృషి.
- గ్రామంలో పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే డ్రై డే పటిష్టంగా అమలు చేయాలి.
- రామాయంపేటలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్.
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్

**రామయంపేట 2. ( ప్రజా సర్వం )**



మెదక్ జిల్లా రామాయంపేట మండలం దంతిపల్లి గ్రామంలో అంగన్వాడి ప్రాథమిక పాఠశాల ఇందిరమ్మ ఇండ్లు,పరిసరాల పరిశుభ్రతపై పలు సూచనలు చేసిన కలెక్టర్.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవడంతోపాటు అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక పాఠశాల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శనివారం రామాయణపేట మండలంలో సుడిగాలి పర్యటన చేసిన కలెక్టర్ ముందుగా దంతిపల్లి గ్రామంలో అంగన్వాడీ సెంటర్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆటపాటల ద్వారా అందుతున్న విద్యా బోధనలను అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాథమిక పాఠశాలను.ఆ తర్వాత అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. చిన్నారులను అంగన్వాడి కేంద్రాలకు పంపేందుకు ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తూ, ఆటపాటల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్వాడి టీచర్ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి,లబ్ధిదారులు అందరూ ఇంటి నిర్మాణం చేపట్టేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఇసుక,మొరం ఎక్కడి నుండి తీసుకొస్తున్నారు. ఏమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మేస్త్రి లతో పంచాయతీ సెక్రటరీలు సమావేశాన్ని ఏర్పరచుకొని త్వరగా నిర్మాణాల ప్రక్రియ జరిగేలా చూడాలన్నారు. దశలవారీగా పూర్తి అవుతున్న నిర్మాణాలకు సంబంధించిన ఫోటోలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని. లబ్ధిదారులకు త్వరగా నగదు జమ అయ్యేలా చూడాలన్నారు. గ్రామాలలో ఫ్రైడే డ్రై డే పటిష్టంగా అమలు కావాలని కలెక్టర్ పలు సూచనలు చేస్తూ ప్రజలు వ్యక్తిగత శారీరక పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు.నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటూ దోమలు పుట్టకుండాకుట్టకుండా చూసుకోవాలన్నారు.సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం అని చెప్పారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## తల్లి పాలల వార్షికోత్సలు

**చిన్న శంకరంపేట 2. ( ప్రజా సర్వం )**

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని రుద్రారం గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో శనివారం గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ఐసిడిసి సూపర్వైజర్ అంజమ్మ పాల్గొని ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని ముర్రుపాలు అనేక రకాల పోషకాలు ఉంటాయని పిల్లల ఎదుగుదల ఆరోగ్యంగా ఉంటారని గుర్తు చేశారు.గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు పుట్టబోయే పిల్లలు కు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనేక అంశాలపై అవగాహన కల్పించారు.ఆరు నెలల నిండిన చిన్నారికి అన్నప్రాసన చేయించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ మంచాల లక్ష్మణ్,ఉపసర్పంచ్ ప్రసాద్, వార్డు సభ్యులు చాకలి నరేష్,కర్రి రాజు,అంగన్వాడి టీచర్ రూపా రాణి,ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, ఆశా వర్కర్ కవిత,అంగన్వాడి ఆయా, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.




## వినాయకుడి దొంగ లను పట్టుకున్న పోలీసులు...

- పరారీ లో మరో వ్యక్తి...
- చెడు అలవాట్లకు బానిసై వినాయకుడి దొంగతనం..
- అదనపు ఎస్పీ మహేందర్...

**మెదక్, ఆగస్టు 02 (ప్రజా స్వరం)**



వినాయకుడి దొంగలించిన దొంగలను మెదక్ పోలీసులు పట్టుకోవడం జరిగింది. శనివారం మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్పీ మహేందర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 27 న ఉదయం 3 గంటల ప్రాంతంలో మెదక్ పట్టణం పిల్లికోటల్ చంద్రభాన్ కాంప్లెక్స్ లో వినాయకుల అమ్మకానికి యజమాని సురేష్ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల్లో ఒక విగ్రహాన్ని కొందరు దొంగతనం చేశారని అన్నారు. ఈ విషయంలో యజమాని సురేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ఈ కేసులో 5 గురు నిందితులు ఉండగా ఏ1 బానోత్ కృష్ణ, ఏ2 నాగరాజు, ఏ3 కాట్రోత్ తరుణ్, ఏ4 సింగారం మహేష్ పట్టుకున్నామని, మరో వ్యక్తి కోసం వేస్తుకుంటున్నామని తెలిపారు. ఏ 1 కృష్ణ అత్త గారి ఇల్లు మెదక్ కావడంతో తరుచుగా వస్తూ వెళ్తూ ఉండేవారని ఈ క్రమంలోనే గత 5 రోజుల క్రితం వచ్చిన క్రమంలో దొంతనానికి పాల్పడినట్లు తెలిపారు. నలుగురు నిందితులపై గతంలో దొంగతనం, గంజాయి, దోపిడి కేసులు కేసులు ఉన్నాయని అన్నారు. నిందితులు మత్తు పదార్థాలకు చెడు అలవాట్లకి బానిసలై సులువుగా డబ్బులు సంపాదించుకోవాడానికి దొంగతనాలకు అలవాటు పడినట్లు తెలిపారు. ఈ కేసుని త్వరితగతిన చేదించిన మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, అతని టీం ఎస్సై అమర్, కానిస్టేబుల్స్ నర్సింలు, నికిల్, మల్లేశం, శంకర్ అభినందించారు.



## మృతుని కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం.

**చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అందజేత.**

**చేగుంట 2. (ప్రజా సర్వం)**

మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రానికి చెందిన బాసం రాజు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చేగుంటమాజీఎంపీపీమాసులశ్రీనివాస్బాధితకుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం గా ఒక్క లక్ష రూపాయలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.నిరుపేదమృతునికుటుంబానికిసహకారంఅందించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో నాగరాజు, కృష్ణ, మూర్తి,వేణు,శ్రీను,జనార్దన్ గౌడ్, సిద్ధ రాములు,తదితరులు పాల్గొన్నారు.





## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్.

**రామాయంపేట. 02.( ప్రజా సర్వం )**

మెదక్ జిల్లా రామాయంపేట మండలం ప్రగతి ధర్మారం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మెదక్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ విజిట్ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది హాజరు,ఫార్మసీ,వార్డు ల్యాబ్ లను ఆయన పరిశీలించారు. ఆరోగ్య సిబ్బంది డాక్టర్లతో ఆయన డిస్కస్ చేశారు. ప్రతి శుక్రవారం డ్రైలీ,ఫ్రైడే కార్యక్రమాన్ని యాక్టివా పనిచేయాలన్నారు. ఈయనతో పాటు వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్ స్టేజ్ వద్ద వీధిలైట్లు లేక ఇబ్బందులు

**రామాయంపేట. 02.( ప్రజాసర్వం )**

మెదక్ జిల్లారామాయంపేట మండలం లక్ష్మాపూర్ స్టేజ్ వద్ద అంధకారం నెలకొంది. మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారిపై లక్ష్మాపూర్ స్టేజ్ వద్ద విద్యుత్ దీపాలు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లైట్లు లేకపోవడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి చౌరస్తా వద్ద దిగి వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



# 4 గంటలు కదలకుంటే.. 40 రోగాలు

నేటి ఆధునిక జీవనశైలిలో.. ఆఫీసులోనైనా, ఇంట్లోనైనా ప్రతి రెండు గంటలకు ఒకసారి పది నిమిషాలు నడుస్తూ ఉండాలి. అలా కాకుండా గంటలు తరబడి కూర్చుంటే మీకు తీవ్రమైన వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. ప్రతి ఉద్యోగంలో పనిగంటలు పెరిగిపోతున్నాయి. ఇంట్లో చేసినా, ఆఫీసులో చేసినా గంటల కొద్దీ కదలకుండా కూర్చొని పనిచేసే వారి సంఖ్య పెరిగిపోయింది. ఎక్కువసేపు కూర్చొని పని చేయడం వల్ల ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తూనే ఉన్నారు. సుదీర్ఘ పని గంటలు అనేవి ఉత్పాదకతను పెంచుతున్నప్పటికీ మనిషి ఆరోగ్యాన్ని మాత్రం దెబ్బతీస్తున్నాయి. వారి వృత్తిగత, వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యతను నిర్వీర్యం చేస్తున్నాయి. చాలా మంది ఉద్యోగాలు, పనుల కారణంగా గంటల తరబడి ఒకే చోట కూర్చోవాల్సి వస్తుంది. కంప్యూటర్ ముందు పనిచేయడం, ఎక్కువ దూరం ప్రయాణించడం, టీవీ చూడటం వంటివి మన దైనందిన జీవితంలో భాగమైపోయాయి. అయితే.. నాలుగు గంటల కంటే ఎక్కువ సేపు ఒకే చోట కూర్చోవడం వల్ల కేవలం బద్ధకం మాత్రమే కాదు.. ఇది మానసిక పనితీరుపై ప్రభావం చూపిస్తుంది. ఎక్కువ గంటలు పనిచేయడం వల్ల గుండె జబ్బులు, పక్షవాతం, మధుమోహం వచ్చే ప్రమాదం కూడా పెరిగిపోతుంది.

**గుండె జబ్బులు, మధుమేహం:**
కదలకుండా 4 గంటల పాటు ఒకే చోట కూర్చోవడం వల్ల గుండె జబ్బులు, టైప్ 2 మధుమేహం వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల శరీరంలో కొవ్వులు, చక్కెర జీవక్రియ దెబ్బతింటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి ఇన్సులిన్ నిరోధకత అభివృద్ధి చెందుతుంది. అంతే కాకుండా ఇది మధుమేహానికి దారితీస్తుంది. ఫలితంగా గుండె కండరాలు బలహీనపడతాయి. రక్త నాళాలు గట్టిపడి, రక్త ప్రసరణ కూడా మందగిస్తుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్ వంటి వాటికి దారితీయవచ్చు. అంతేకాక అధిక రక్తపోటు, పక్షవాతం వంటి సమస్యలు వస్తాయి. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల ఒత్తిడి పెరిగిపోతుంది.

**కీళ్ల సమస్యలు**



ఒకే చోట కదలకుండా ఎక్కువసేపు కూర్చొని పనిచేయడం వల్ల కండరాల్లో, కీళ్లల్లో సమస్యలు వస్తాయి. వెన్నునొప్పి, మెడ నొప్పి వంటి సమస్యలు కూడా కనిపించే అవకాశం ఉంది. శారీరక శ్రమ లేకపోవడం వల్ల శరీరంలో కేలరీలు సరిగ్గా బర్న్ కావు. నిరంతరం కూర్చోవడం వల్ల మెటబాలిక్ రేటు మందగిస్తుంది. అంతే కాకుండా ఇది కొవ్వు పేరుకుపోవడానికి కూడా దారితీస్తుంది. ముఖ్యంగా పొత్తికడుపు చుట్టూ కొవ్వు పేరుకుపోయి స్థూలకాయానికి దారితీస్తుంది. స్థూలకాయం అనేది గుండె జబ్బులు, మధుమేహం, అధిక రక్తపోటు వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధులకు మూలం.

**జీర్ణ సమస్యలు :**
కదలకుండా కూర్చుని పని చేస్తే ఇది ఇరిటబుల్ సిండ్రోమ్, అల్సర్లు, యాసిడ్ రిఫ్లెక్స్ వంటి జీర్ణ సమస్యలు వస్తాయి. ఒత్తిడి కారణంగా సరైన ఆహారం తీసుకోలేరు. శారీరక శ్రమ కూడా ఉండదు. కాబట్టి జీర్ణ సమస్యలు అధికంగా మారిపోతాయి. ఎక్కువసేపు ఒకే చోట కూర్చోవడం వల్ల వెన్నెముకపై విపరీతమైన ఒత్తిడి పడుతుంది. ముఖ్యంగా తప్పుడు భంగిమలో కూర్చుంటే, నడుము నొప్పి, మెడ నొప్పి, భుజం నొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి. డిస్క్ ప్రొలాప్స్ (నడుము డిస్క్ జారడం) వంటి తీవ్రమైన సమస్యలకు కూడా వస్తుంటాయి. అంతే కాకుండా కండరాలు బిగుసుకుపోయి, బలహీనపడతాయి.

**క్యాన్సర్లు వచ్చే ప్రమాదం :**
కొన్ని అధ్యయనాలు నిరంతరం కూర్చోవడం వల్ల పెద్దప్రేగు క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, ఎండోమెట్రియల్ క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం పెరుగుతుందని సూచిస్తున్నాయి. అంతే కాకుండా ఇది శారీరక నిష్క్రియాత్మకత హార్మోన్ల స్థాయిలను ప్రభావితం చేస్తుంది. ఫలితంగా కణాల పెరుగుదలను ప్రభావితం చేసే ప్రోటీన్లను నియంత్రిస్తుంది. ఎక్కువ పని గంటలు మీ మానసిక స్థితిపై చెడు ప్రభావాన్ని చూపిస్తాయి. ఇది సాధారణ జీవితాన్ని అతలాకుతలం చేస్తాయి.



**డయాబెటిస్ :**
ఎవరైతే ఎక్కువసేపు కూర్చొని పనిచేస్తారో వారిలో టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సుదీర్ఘ పని గంటలు అనేవి మధుమేహ రోగం ప్రమాదాన్ని పెంచుతుంది. ఎక్కువ సేపు కూర్చోవడం ఆహారాన్ని సరిగా తినకపోవడం, శారీరక శ్రమ లేకపోవడం అనేవి మధుమేహం రాకను వేగవంతం చేస్తుంది.ఎక్కువసేపు కాళ్ళు కదపకుండా కూర్చోవడం వల్ల కాళ్ళలో రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగుతుంది. దీనినే డీప్ వీన్ థ్రాంబోసిస్ అంటారు. ఈ రక్తం గడ్డకట్టడం విడిపోయి ఊపిరితిత్తులకు చేరుకుంటే పల్మనరీ ఎంబోలిజం అనే ప్రాణాంతక పరిస్థితికి దారితీయవచ్చు.


**డిప్రెషన్ :**



శారీరక శ్రమ లేకపోవడం వల్ల మానసిక ఆరోగ్యం కూడా ప్రభావితమవుతుంది. నిరంతరం కూర్చోవడం వల్ల ఆందోళన, డిప్రెషన్ వంటి మానసిక ఆరోగ్య సమస్యలు పెరిగే అవకాశం ఉందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. శారీరక శ్రమ ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇవి మానసిక స్థితిని మెరుగుపరుస్తాయి. అంతేకాక ఎక్కువ గంటలు పని చేయడం అనేది సంతా నసమస్యలకు కారణం అవుతుంది. లేదా మహిళల్లో గర్భస్రావం కావడం లేదా పుట్టబోయే బిడ్డలో లోపాలు రావడం వంటివి కనిపిస్తాయి. ఎక్కువ పని గంటలు మీకు తెలియకుండానే ఒత్తిడిని కారణమవుతాయి. ఇవి హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది. దీనివల్ల మగవారిలో సంతానోత్పత్తి సమస్యలు మహిళల్లో గర్భధారణకు సంబంధించిన సమస్యలు అధికంగా కనిపిస్తాయి.

**వృద్ధాప్య సమస్య :**
ఎక్కువ గంటలు పనిచేయడం వల్ల మీ చర్మం త్వరగా ముసలిది అయిపోతుంది. జుట్టు నెరిసిపోతుంది. వయసు సంబంధిత వ్యాధులు వస్తాయి. ఒత్తిడి కారణంగా వృద్ధాప్య ప్రక్రియ వేగవంతం అయిపోతుంది. మీ వయసుకు తగ్గట్టు కాకుండా మీ వయసుకు మించిన వారిలా కనిపించడం మొదలవుతుంది.

**పరిష్కారం ఏమిటి ?**
ఈ సమస్యలను నివారించడానికి.. మీరు ప్రతి 3060 నిమిషాలకు ఒకసారి లేచి, కొద్దిసేపు నడవండి.. స్టాండింగ్ డెస్క్‌లను ఉపయోగించడం, చిన్నపాటి వ్యాయామాలు చేయడం, మెట్లు ఎక్కడం వంటి చిన్నపాటి మార్పులు మీ ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. పని మధ్యలో చిన్న విరామాలు తీసుకోవడం, నడవడం, వంటివి చేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా అవసరం. మీ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా.. చురుకైన జీవనశైలిని అలవర్చుకోవాల్సిన అవసరం ఉంది.




# గ్లాస్ షర్బత్‌తో రోజుంతా హుషారు



నిమ్మరసం కేవలం వేసవి కాలంలోనే తీసుకుంటాం.. కానీ నిమ్మరసం, అల్లం, పుదీనా, కీరదోస వేసిన నీళ్లు తాగటం వల్ల నీరసం, నిస్సత్తువ ఆవరించవు. రోజంతా తాజాగా, ఉత్సాహంగా ఉంటుంది. శరీరానికి సోడియం, పొటాషియం, పీచు, చక్కెర, క్యాల్షియం, ఐరన్, ప్రొటీన్లు, విటమిన్లు అందుతాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. జీర్ణప్రక్రియ సవ్యంగా పనిచేస్తుంది. శరీరంలో చేరిన మలినాలు బయటకు వెళ్లిపోతాయి. ఊబకాయం రాదు. కాలేయానికి, మూత్రపిండాలకు కూడా మంచిది. రోజుకు రెండు లీటర్ల నీళ్లు తాగమంటారు వైద్యులు. పిల్లలతో అన్ని నీళ్లు తాగించాలంటే ఇలా చేసివ్వాలి. అప్పుడిక పేచీ పెట్టకుండా ఇష్టంగా తాగేస్తారు. చాలా తక్కువ ఖర్చుతో ఈ నిమ్మకాయ షర్బత్ తయారవుతుంది. నిమ్మ రసానికి ఇనుమును స్వీకరించే గుణం ఉంది. రక్తహీనత ఉన్నవారికి గొప్ప ఔషధం ఇది. జిడ్డు తొలగిస్తుంది. చర్మానికి వర్ణాన్నిచ్చి, ప్రకాశవంతం చేస్తుంది. మానసిక ఒత్తిడిని, బీపీని అదుపు చేస్తుంది. సివిటమిన్ కోసం ఆధారపడదగిన ఫలం నిమ్మ. దీన్ని కాచడం గానీ, ఉడికించటం గానీ చెయ్యకూడదు. అలా చేస్తే... సివిటమిన్ ఎగిరిపోతుంది.

**చాలా ఈజీ...**
నిమ్మకాయ షర్బత్ చాలా సులువు.. ముందుగా ఏదైనా పాత్రలో కొంత చల్లటి నీరును తీసుకోవాలి. ఆ తర్వాత ఆ నీటికి తగ్గట్టుగా రెండు లేదా మూడు దోర నిమ్మకాయలు తీసుకుని వాటిని రెండు ముక్కలుగా కట్ చేయాలి. ఆ తర్వాత వాటి రసంను ఆ నీటిలో పిండాలి. ఆ తర్వాత ఆ నీటిని రెండుమూడుసార్లు కలపాలి. ఆ తరువాత అందులో సరైన విధంగా అంటే.. ఆ నీటికి తగ్గట్టుగా, అదేవిధంగా నిమ్మకాయ పులుపునకు తగ్గట్టుగా ఉండే విధంగా అందులో పంచదార వేసుకోవాలి. అలాగే స్పూన్ లేదా రెండు స్పూన్ల ఉప్పును కలపాలి. ఆ తరువాత ఓ గంటెతో బాగా కలపాలి. ఆ తరువాత ఆ నీరును రెండు పెద్ద పాత్రల్లోకి తీసుకుని...ఒకదానిలోంచి మరొకపాత్రలోకి, ఈ పాత్రలోనుంచి ఆ పాత్రలోకి ఆ నీటిని పోయాలి. ఇలా చేస్తే అదంతా బాగా మిక్స్ అవుతుంది. అలా షర్బత్ తయారవుతుంది. ఆ షర్బత్ ను తాగాలి.



# 'చెప్పు తెగుద్ది'..

టాలీవుడ్ నటి, యాంకర్ అనసూయ కొందరు యువకులకు అసభ్య కామెంట్లు చేస్తే చెప్పు తెగుద్ది అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రకాశం జిల్లా మార్కపురంలోని ఓ షాపింగ్‌మాల్ ఓపెనింగ్‌లో భాగంగా అక్కడికి వెళ్లిన అనసూయని కొందరు ఆకతాయిలు కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. దీంతో అనసూయ వారికి గట్టిగా వార్నింగ్ ఇచ్చింది. చెప్పు తెగుద్ది.. మీ ఇంట్లో అమ్మ, చెల్లి, భార్య కుటుంబసభ్యులను ఇలాగే కామెంట్లు చేస్తే ఊరుకుంటారా. పెద్దవాళ్లకి మర్యాద ఇవ్వడం మీ ఇంట్లో నేర్పలేదా అంటూ అనసూయ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.



# కూలీ ట్రైలర్ విడుదల.. మాంచి కిక్ ఇచ్చారుగా...




సూపర్‌స్టార్ రజినీకాంత్ సినిమాపై అభిమానుల్లో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దేశవ్యాప్తంగా కాకుండా విదేశాల్లోనూ ఆయనకు కోట్లాది మంది ఫ్యాన్స్ ఉన్నారు. సినిమా టాక్ ఎలా ఉన్నా కూడా, తొలిరోజే థియేటర్ల వద్ద హౌస్‌ఫుల్ బోర్డులు పెట్టించడం రజనీకి మాత్రమే చెల్లుతుంది. 2024లో 'వెట్టయాన్'తో అలరించిన రజినీకాంత్, ఇప్పుడు యువ దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో కలిసి చేసిన 'కూలీ'తో ప్రేక్షకులని అలరించడానికి వస్తున్నాడు. ఆగస్టు 14న వేలాది థియేటర్లలో ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి సన్ పిక్చర్స్ సిద్ధమవుతోంది. అదే రోజున ఎన్టీఆర్, హృతిక్ రోషన్ మల్టీస్టారర్ మూవీ 'వార్ 2' కూడా విడుదలవుతోంది. ఈ రెండు భారీ సినిమాలు ఒకే రోజు విడుదల కావడం, బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ ఉంటుందని భావిస్తున్నారు. సాధారణంగా సినిమా విడుదలకు ముందు ట్రైలర్ విడుదల చేయడం ప్రమోషన్స్‌లో భాగం అనే విషయం తెలిసిందే. అయితే 'కూలీ' చిత్రం మరి కొద్ది రోజులలో విడుదల కానుండగా, ఈ మూవీకి సంబంధించిన ట్రైలర్ విడుదలైంది.. ఈ సినిమాలో కింగ్ నాగార్జున నెగిటివ్ రోల్ లో కనిపించనున్నారు.వాచీల స్మగ్లింగ్ బ్యాక్‌డ్రాప్‌తో తెరకెక్కించారు. ట్రైలర్ ఎంతో ఆసక్తికరంగా తెరకెక్కించారు. ప్రస్తుతం ఈ ట్రైలర్ ఎంతో ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఈ సినిమా ఎల్‌సీయూలో భాగంగా వస్తోంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా ఇటీవల వచ్చిన 'మోనికా' సాంగ్ సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. ఈ పాటలో పూజా హెగ్డే కన్నా ఎక్కువగా మలయాళ నటుడు సాబిన్ షాహిర్ డ్యాన్స్ హైలైట్‌గా నిలిచింది.ఈ చిత్రానికి సంబంధించిన తెలుగు థియేట్రికల్ రైట్స్‌ను రూ.44 కోట్లకు దగ్గుబాటి సురేష్‌బాబు, సునీల్ నారంగ్ కలిసి కొనుగోలు చేశారు. ఇది భారీ డీల్‌గా పరిశ్రమలో చర్చనీయాంశంగా మారింది.'కూలీ' సినిమాలో అక్కినేని నాగార్జున, సత్యరాజ్, శ్రుతి హాసన్ ముఖ్యపాత్రల్లో కనిపించనున్నారు. అలాగే బాలీవుడ్ స్టార్ ఆమీర్ ఖాన్ ఒక స్పెషల్ క్యామియో రోల్ చేస్తుండటం మూవీపై అంచనాలను రెట్టింపు చేస్తోంది.

# బడా సినిమాలకి ఛాలెంజ్ విసురుతున్న యానిమేటెడ్ సినిమా..

హరిహర వీరమల్లు, కింగ్‌డమ్ వంటి పెద్ద సినిమాలు రీసెంట్‌గా విడుదల కాగా, ఈ సినిమాల కన్నా కూడా మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన తొలి చిత్రం 'మహావతార్ నరసింహా' గురించే ఎక్కువగా మాట్లాడుకుంటున్నారు. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ హిట్‌గా నిలిచింది. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ పౌరాణిక యానిమేటెడ్ ప్రాజెక్ట్‌ను రూపొందించింది. పూర్తి స్థాయిలో యానిమేషన్‌తో రూపొందిన ఈ సినిమా థియేటర్లలోకి ఎలాంటి హైప్ లేకుండానే సైలెంట్‌గా అడుగుపెట్టినా, మొదటి షో నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది.

ఇది ప్రమోషన్లు, స్పెషల్ ఈవెంట్లు లేకుండానే నేరుగా థియేటర్లలో విడుదలైంది. కానీ ప్రేక్షకులు చూపించిన స్పందన అసాధారణంగా ఉండటంతో, సినిమాపై ఉన్న అన్ని అడ్డంకులు తొలిగిపోయాయి. దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి ప్రశంసలు రావడంతో, వర్డ్ ఆఫ్ మౌత్ ద్వారా మూవీ క్రేజ్ పెరిగిపోతుంది. ఇతర భాషల్లో ముఖ్యంగా హిందీ వెర్షన్‌కు నార్త్ ఇండియాలో విపరీతమైన స్పందన లభిస్తోంది. భారీ సంఖ్యలో స్క్రీన్లు కేటాయించడంతో పాటు, నాన్-హాలిడే రోజుల్లో కూడా మంచి ఆక్యుపెన్సీ నమోదు అవుతోంది. తెలుగులోనూ అదే స్థాయిలో అనూహ్యంగా ప్రీ బుకింగ్స్ జరుగుతున్నాయి.

సినిమా విడుదలైన వారం రోజుల్లోనే రూ. 53 కోట్ల గ్రాస్ వసూలు చేయడం గమనార్హం. ఈ ప్రదర్శనతో పెద్ద సినిమాలకు కూడా ఇది ఒక విధంగా ఛాలెంజ్ విసురుతోందన్న మాట. ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం, ఈ సినిమా * లాంగ్ రన్‌లో రూ.100 కోట్ల మార్క్‌ను తాకే అవకాశముంది. 'మహావతార్ నరసింహా' ఈ సినిమాటిక్ యూనివర్స్‌లో తొలి చిత్రం కాగా, హోంబలే ఫిల్మ్స్ ఇప్పటికే మొత్తం ఏడుపాటు చిత్రాలు ఉంటాయని ప్రకటించింది. మొదటి సినిమా విజయం, మిగతా ప్రాజెక్టులకు బలమైన పునాదిని వేసినట్లయ్యింది.



# ఎన్టీఆర్ అన్న కోసం ఆ సినిమా టైటిల్ మార్చుకున్నాం

టాలీవుడ్ కథానాయకుడు విజయ్ దేవరకొండ చాలా రోజుల తర్వాత కింగ్‌డమ్ సినిమాతో సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తున్నాడు. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం నాగవంశీ నిర్మించాడు. గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో రన్ అవుతుంది. అయితే ఈ సినిమా టైటిల్‌పై ఆసక్తికర విషయాన్ని వెల్లడించాడు విజయ్. ఈ సినిమాకు మొదటగా నాగదేవర 'నాగ దేవర' అనే టైటిల్ అనుకున్నామని అయితే అప్పటికే ఎన్టీఆర్ అన్నా దేవర ప్రకటించడంతో ఈ టైటిల్ వదులుకున్నట్లు విజయ్ చెప్పుకోచ్చాడు.

అయితే ఈ సినిమాలో సాంగ్ డిలీట్ చేయడంపై విజయ్ స్పందిస్తూ.. ఆ ఆలోచన తనది కాదని.. దర్శకుడు గౌతమ్.. ఎడిటర్ నవీన్ నూలి కలిసి తీసుకున్న నిర్ణయం అని చెప్పాడు. అయితే ఎందుకు పాటను తొలగించారని ప్రేక్షకుల ఇప్పుడు అడుగుతున్నారు. ఆ పాటను జత చేసే పనిలో మా మేకర్స్ పనిచేస్తున్నారంటూ విజయ్ చెప్పుకోచ్చాడు.

విజయ్ అప్‌కమింగ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నాడు. రాయలసీమ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతుంది. అలాగే రవి కిరణ్ కోలాతో రౌడీ జనార్ధన్ అనే సినిమాను చేయబోతున్నాడు

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999